## మాతృదేవోభవ, పితృదేవోభవ

*నిరత సత్యవ్రతుడి ధరణినేలిన హరి*
*శ్చంద్రుడీ ధరబాసి చనగలేదె*
*ఎల్ల లోకములేలె ఎనగ శ్రీనలరాజు*
*తనవెంట భూమిని గొనుచు చనెనె*
*కృతయుగంబును నలంకృతి చేయు మాంధాత*
*సిరి మూటగట్టుక అరగినాడె*
*జలధి సేతువుగట్టె అలనాడు శ్రీరాము*
*దుర్విపై నిప్పుడు ఉన్నవాడె*
*ఎందరెందరు రాజులు ఏగినారొ*
*ఒక్కరును వెంటగొనిపోరు నుర్వితలము*
*నీవు మాత్రము రాజ్యంబు భోగములను*
*తలను కట్టుక పోదువా ధర్మహృదయ!*

మీరు మాత్రము మీ ఆస్తిని, బ్యాంకు బ్యాలెచిన్సును మూటగట్టుకొని పోగలరా! మానవుడు పుట్టినప్పుడు దేనినీ తనవెంట గొనిరాలేదు. అన్నీ మధ్యలో వచ్చి పోయేటువంటివే! ఏవీ మీరు తెచ్చుకున్నవి కావు, మీతోబాటు పుట్టినవీ కావు. వస్తువులుగాని, ప్రోపరిటీగాని, బ్యాంకు బ్యాలెన్సుగాని ఏవీ మీవి కానప్పుడు అవి పోవునేమోనని వాటి నిమిత్తమై మీరు దుఃఖించటమెందులకు? భౌతికమైన, అనిత్యమైన, అశాశ్వతమైన వస్తువాహనాదుల నిమిత్తమై ఎందుకింత బాధపడుతున్నారు? మీరు మానవులుగా పుట్టినది కంటిధారలు కార్చటానకి కాదు. పోవునప్పుడుకూడను మీరు ఆనందముగా పోవాలి.

వ్యష్టి, సమష్టి, సృష్టి, పరమేష్టి– ఈ నాల్గింటి మధ్యగల సంబంధబాంధవ్యాన్ని గుర్తించట్ మానవుని ప్రధాన కర్తవ్యం. వ్యష్టియే లేకునిడిన సమష్టి లేదు. కాబట్టి, సమష్టికి వ్యష్టియే ప్రధానం. సృష్టిలో అంతర్భాగము సమష్టి. పరమేష్ఠినుండి వచ్చినది సృష్టి. కనుక, సృష్టిలో అన్నియూ భగవంతునియొక్క వరప్రసాదములే. కాని, మనం భగవంతుని నిమిత్తమై ప్రయత్నం చేస్తున్నామా? ఈ జగత్తులో అన్నీ వస్తాయి, పోతాయి. ఇటువంటి కదలిపోయే మేఘాలకోసం కంటిధారలు కార్చటం మానవుని లక్షణం కాదు. ఆకాశంలో మేఘాలు దట్టంగా క్రమ్ముకున్నప్పుడు సూర్యచంద్రాదులు మరుగైపోతారు. అంతమాత్రముచేత, 'అయ్యో! సూర్యుడు కనిపించలేదే, చంద్రుడు కనిపించలేదే' అని మనం బాధపడకూడదు. ఓపిక పట్టుకుంటే ఆ మేఘాలు కదలిపోతాయి. సూర్యుణ్ణి లచ్రంద్రుని మనం మరల చూడవచ్చు. మీనవునికి ముఖ్యంగా కావలసింది సహనము.

*పరమ పావనమైన భారతావనియందు*
*సహనమన్నదె మనకు చక్కదనము*
*వ్రతములన్నింటను వన్నెగాంచినయట్టి*
*ఘనసత్యశీలమే కఠిన తపము*
*మధుర భావంబేది మన దేశమందన్న*
*మాతృభావము కంటె మాన్యమెద్ది*
*ప్రాణంబు కంటెను మానంబె ఘనమను*
*మన దేశ నీతిని మంటగలిపి*
*నేటికిచ్చిరి పరదేశ నీతులరసి*
*వెస విచిత్ర స్వేచ్ఛయను విచ్చుకత్తి*
*ఔర! ఏమందు భరత పాలనంబు*
*ఏనుగెట్టుల తన బలమెరుగలేదొ*
*అట్టులైనారు భారతీయులు నేడు.*

మానవుడు మహాశక్తిమంతుడు. మానవునికి వున్నటువంటి శక్తి మరెవ్వరికీ లేదు. అందుకోసమే దైవంకూడను మానవాకారముతో అవతరిస్తున్నాడు. 'దైవం మానుష రూపేణ'. దైవముకంటే మించినటువంటిది మరొకటి లేదు. అట్టి దైవాన్ని మరచిపోవటం మహాద్రోహం. క్షణక్షణమూ మన్ దైవాన్ని స్మరిస్తూ వుండాలి. మనం చేసే పనులు వేరువేరుగా వుండవచ్చును. కాని,

పనులు ఏవి చేసినప్పటికీ పరతత్త్వాన్ని మాత్రం మరువకూడదు. అదే నిజమైన మానవత్వము. కాని, ఈనాడు మనం దైవాన్ని మరచిపోతున్నాము. అందుకోసమే జగత్తునందు ఇన్నిరకములైన బాధలు సంభవిస్తున్నాయి. ఈ బాధలకు మూలకారణం మీ భ్రమలే' మీరు అనుభవించే కష్టనష్టములు భగవంతుడు ప్రసాదించేవి కావు. భగవంతుడు ఎప్పుడుకూడను సుఖసంతోషాలనే అందిస్తాడు. కాని, మీ భ్రమలచేత మీరు వాటిని కష్టములుగా భావించుకొని బాధపడుతున్నారు. ఈ బాధకు మూలకారణం మీ భఆవములే. మీ భావములను దైవత్వంతో నింపుకున్నప్పుడు మీకు ఎట్టి బాధలూ వుండవు.

ఈనాడు మీలో కొందరు (ఆటలపోటీల్లో పాల్గొన్న వివిధ టీముల కెప్టెన్లు) నల్లని కోట్లు, తెల్లని షర్ట్స్ వేసుకోని యిక్కడ ప్రత్యక్షమయ్యారు. మీరందరూ వేసుకున్నారే అని మన అనీల్‌కుమార్ కూడను బ్లాక్‌కోటు వేసుకొని వచ్చాడు. ఇట్టి అనుకరణయే ఈనాడు ప్రపంచమంతా వ్యాపించి వున్నది. ఇది మంచిది కాదు. ఇది కేవలం తాత్కాలికమైన ఆనందాన్ని అందిస్తుంది.

ఎవరైనా సరే, మహారాజైనా, చక్రవర్తి అయినా పోయే సమయంలో ఒక గరికపోచైనా తీసుకొని పోలేరు. అయితే, మనం వున్నంతవరకు వీటిని అనుభవించవలసిందే. తరువాత వీటికీ, మనకు ఎట్టి సంబంధమూ లేదు. ఈ సంబంధబాంధవ్యములన్నీ మనం పుట్టించుకున్నవే. ఇలాంటి కల్పితమైన విషయాలను అనుసరించకూడదు. వివాహము కాకముందు నీకున్న రెండు కాళ్ళే. భార్య వస్తూనే నాలుగు కాళ్ళవుతాయి. బిడ్డ పుడుతూనే ఆరు కాళ్ళవుతాయి. ఈవిదంగా కాళ్ళు పెరుగుతూపోయే కొలది దుఃఖముకూడను పెరుగుతూ వస్తుంది. ఇవన్నీ నీయొక్క పిచ్చి సంకల్పముచేత నీకై నీవు పెంచుకున్నవేగాని భగవంతుడు అచ్చినవి కావు. అయితే, ఏది చిక్కినా, ఏది వచ్చినా 'ఇది నా మంచికోసమే' అనుకున్నప్పుడు దుఃఖమునకు అవకాశమే లేదు మనం వున్నంతవరకు సుఖాన్ని పొందాలి. సంతోషమే మనయొక్క జీవితము.

దేహము పాంచభౌతికము దేహము కూలక తప్పదెప్పుడున్
దేహి నిరామయుండు గణుతింపగ దేహికి చావుపుట్టుకల్
మోహనిబంధ బంధనల ముద్రలు లేవు నిజంబుజూడ యా
దేహియె దేవదేవుడు మదిన్ గణుతింపగ ఆత్మరూపుడా!

పుట్టినవారిని చూచి ఆనందిస్తున్నావు. గిట్టినవారికోసం దుఃఖిస్తున్నావు. కాని, నీవసలు దుఃఖానికి అవకాశమే అందించకూడదు. నిజమైన ఆనంధము నీ హృదయంలోనే వున్నది. దానిని నీవు ఆవిర్భవింపచేసుకోవాలి. ఎట్టి బాధలు సంభవించినా, 'నేను దైవాంశమును, నేను కంటిధారలు కార్చను' అని నీవు ధైర్యంగా ఎదుర్కోవాలి.

శ్రేయోహి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే
ధ్యానాత్కర్మఫలత్యాగస్త్యాగాచ్ఛాన్తిరనన్తరమ్.

కర్మఫలత్యాగము చేయాలి. అదే నిజమైన జీవితము. ఫలాపేక్ష వుండినంతవరకు మనకు బాధలు తప్పవు.

ఈ 'స్పోర్ట్సు మీట్'లో కార్యక్రమాలన్నీ ఎవరు చేశారు? మీరే చేశారు. ఇవన్నీ మీనుంచి జరిగినవేగాని ఇంకెవరో కొత్తగా పుట్టించినవి కావు. ఇవి మీకు ఎంతో ఆనందాన్ని అందించాయి. కనుక, మీరు పుట్టించుకున్నదే మీకు ఆనందాన్ని అందిస్తుంది, లేక బాధ కలిగిస్తుంధి. ఈ జగత్తునంధు ప్రతి ఒక్కటీ కల్పితమైనది. ఎంతవరకు మనము యిక్కడ వుండగలము? ఏదో కొంత కాలమే. మనము చేయవలసిన కార్యము జరిగేంత వరకు మాత్రమే యిక్కడ వుండగలము. తదుపరి దీనిని వదలిపెట్టి పోకకప్పదు. ఈ సత్యాన్ని మనము గుర్తించి వర్తించటము అత్యవసరము. ఈ జగత్తునందు ఏదీ శాశ్వతము కాదు. గతించిన వారికోసమై మనం చినితించనక్కరలేదు. పుట్టిన వారికోసమై అనందించనక్కర లేదు. ఈనాడు పుట్టినది రేపు ఏమౌతుందో ఎవ్వరూ చెప్పలేరు. నిన్నటి దినము, ఈనాడు, రేపటి దినము ఈమూడింటినీ నీవు ఏకంగా భావించాలి. భూత, భవిష్యత్, వర్తమానములు మూడూ ఒక్కటేగాని, మన అనుభావలు మాత్రమ వేరువేరుగా రూపొందుతున్నాయి. వాటిని మాత్రం మనలో చేర్చుకోకూడదు. గతించిన కాలము తిరిగి రాదు. భవిష్యత్తు ఎలావుంటుందో ఎవరూ చెప్పలేరు. కాబట్టి, వర్తమానము మనకు ప్రధానమైనది. ఇది ఆర్డినరీ ప్రజెంట్ కాదు. ఆమ్నీప్రజంట్. ఎందుకంటే, ఇందులో పాస్ట్ వుంది. కనుక, మనము ఈ మూడింటినీ ఏకంగా భావించి ఆనందాన్ని అనుభవించాలి.

విద్యార్థులారా! మీరు అనుభవించుచున్నవన్నీ కూడను అసత్యములే. కదలిపోయే మేఘాలే. అన్నీకూడను వస్తున్నాయి, పోతున్నాయి. వీటి నిమిత్తమై మనము విచారించనక్కరలేదు. మనము ముందుకు నడచి వచ్చిన తరువాత తిరిగి ఎందుకు చూడాలి? ముందుకు వచ్చేటప్పుడు అవి చూచే వచ్చాము కదా! కనుక, మనము జగత్తునందు దేనికీ విచారించకూడదు. కొంతమంది చదువు విషయంలో బాధపడుతుంటారు. కొంతమంది సంసార విషయమునందుకూడా బాధపడుతుంటారు. కొంతమంది స్త్రీలు గతించిన తమ పతిని తలుచుకొని, 'ఆయన అప్పుడు వునిడినారే, ఇప్పుడు లేరే' అని బాధపడుతుంటారు. అయితే, అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ కూడను ఉన్నవాడు భగవంతుడు ఒక్కడే. మధ్యలో మారిపోయే వేషాలను చూచి అదే సత్యమని మనము భ్రమిస్తున్నాము. అది కేవలం

మనయొక్క యిమేజినేషనే. ఈ యిమేజినేషన్‌ను దూరంచేసుకొని ఏకత్వాన్ని అనుభవించాలి. ఇది కొత్త సంవత్సరమని మనము భావిస్తున్నాము. అయితే, ఈ న్యూ ఈయర్ ఎక్కడనుంచి వచ్చింది? ఓల్డ్ లేకుండా న్యూ రాలేదు. పాతదే కొత్తదౌతుంది. కొత్తది పాతదవుతుంది. కనుక, ఓల్డ్ అండ్ న్యూ రెండూ బింబప్రతిబింబములే. ఈ జగత్తులో మీరు దేనికీ విచారించకూడదు. దుఃఖముగాని, విచారముగాని, కష్టములుగాని వుంటే వాటిని దూరం నెట్టివేయండి. 'అయ్యో! పరీక్షలు వస్తున్నాయి ఏమౌతుందో' అని మీరు భయపడనక్కరలేదు. మీరు ఎంతవరకు చదివారో అంతవరకు వ్రాయగలరు. ధైర్యంగా మీరు వ్రాయాలి. 'ధైర్యం సర్వ సాధకం'. దాన్ని వదలితిరా, అన్నీ శూన్యమైపోతాయి. కనుక, మీరెల్లప్పుడు ధైర్యాన్ని విడనాడకుండా వుండాలి. దీనినే పుష్టి అనికూడా అన్నారు. ఈ పుష్టియే సర్వసృష్టికి ఆధారమైవున్నది. మీయందున్న కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములే బయట ప్రతిబింబిస్తున్నాయి. బయట ప్రతిబింబించేవన్నీ కూడను మీలోపల వున్నటువంటివే. కాబట్టి, మీ అంతరంగమును పరిశుద్ధంగా పెట్టుకొండి. అప్పుడే మీరు అన్నింటియందు విజయాన్ని సాధించగలరు. మీ అంతరంగమునందు వున్నటువంటి దివ్యత్వాన్ని విమర్శించి బాహ్యమైన విషయాలకోసం ప్రాకులాడటం చాలా తప్పు.

ప్రేమస్వరూపులారా! విద్యార్థులారా! మీరెన్నియో చదువులు చదువుతున్నారు. కాని, మీ అంతరంఘము పరిశుద్ధంగా లేకపోతే ఎన్ని చదువులు చచదివినాగాని ఏమి ప్రయోజనం? 'చదువులనినయు చదివి చాల వివేకియై మదిన తన్నెరుగడు మందమతుడు'. తన నిజతత్త్వము తాను తెలుసుకోకుండా మానవుడు ఎన్ని చదువులు చదివితే ఏమి ప్రయోజనము? 'చదువులన్నియు చదివి చావంగనేటికి? చావులేని చదువు చదవవలయు'. మీ చదువులు సమాజానికి వుపయోగపడాలి. మీరు చదివిన చదువును పదిమందికి అందినిచాలి. చదువు రానటువంటివారికి మీరు చదువు నేర్పాలి. అప్పుడే మీ మానవత్వము విశాలమవుతుంది. వ్యష్టి అంటే ఒకటే. కాని, దాని ప్రక్కన రెండవది చేరిదంటే, అది సమష్టి అవుతుంది. వ్యష్టి సమష్టితో ఏకం కావాలి.

ఇంద్రియనిగ్రహం ద్వారా మీరు ఇద్రియశక్తిని అభవృద్ధిపరచుకోవాలి. ఇంద్రియనిగ్రహమున్నప్పుడే మీరు నిజమైన వ్యక్తులుగా జీవించగలరు. కాని, ఈనాడు ఇంద్రియనిగ్రహం అనేది ఎక్కడా కనిపించటం లేదు. ఇంద్రియాలను విచ్చలవిడిగా వదలిపెడుతున్నారు. కేవలం చదువునందు మాత్రమే కాదు, ప్రవర్తనయందు కూడా మనం ఆదర్శాన్ని నిరూపించాలి. అంధునిమిత్తం మన ఇంద్రియాలను అదుపులో పెట్టుకోవాలి. భగవంతుడు మనకు ఇంద్రియాల నిచ్చినది వాటిని సద్వినియోగ పరచుకొని పుష్టని, సంతుష్టిని పొందటానికోగాని సృష్టిని మన ఇష్టానుసారం అనుభవించటానికి కాదు. ఈనాటి మానవుడు అనుభవించే ఇంద్రియ సుఖాలను క్రిమికీటకాదులు కూడను అనుభవిస్తూనే వున్నవి. చీమలకు కూడను పిల్లలు పుడుతున్నాయి. అవికూడా తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నాయి. కనుక, మనము తిండితీర్థాదులకోసం బాధపడనక్కరలేదు. ఎవరు మనలను సృష్టించారో ఆ భగవంతుడే మనలను పోషించగలడన్న విశ్వాసాన్ని కలిగి వుండాలి.

కొంతమది ఎక్కువ జీతం వస్తుందిని విదేశాలకు వెడుతున్నారు. అక్కడ నెలకు ఐదువేల డాలర్లు సంపాదించవచ్చు. ఇండియన్ కరెన్సీతో పోల్చుకుంటే అది ఎన్నో లక్షలౌతుంది. కాని, అక్కడ ఎంత ఆదాయమో అంత ఖర్చు. అక్కడ ఐదువేల డాలర్లు సంపాదించే బదులు ఇక్కడ ఐదునూర్లు సంపాదించినా చాలుమనకు. ఈ సత్యాన్ని గుర్తించుకొనలేక అనేకమంధి అనేకరకములైన ఆశలు పెంచుకొని విదేశాలకు పోతున్నారు. కాని, అక్కడ ఏముంది? విశాలమైన భావము మీలోనే వుంది. దానిని వదలిపెట్టి మీరు విదేశాలకు పోవటం ఎంత పొరపాటు. మీరు విదేశాలకు పోనక్కరలేదు. ఇక్కడే వుండి మీ తల్లిదండ్రులను సేవించండి. మీ బిడ్డలకు భారతీయ సంస్కృతిని బోధించండి. అదియే నిజమైన విద్య. 'చదివి వ్రాయ నేర్చినవారందరూ విద్యావంతులేనా? సుజ్ఞానము, సుకృతము లేని విద్యలు సద్విద్యలగునా?' కాదు, కాదు. సుజ్ఞానము, సుకృతము లేకపోతే 'ఎడ్యుకేషన్' అంతా నిరర్థకమే! టీచర్లు కేవలం పుస్తకాల్లో వున్న విషయాలను బోధిస్తాడు. కాని, నిజమైన విద్య మన మస్తకములోనే వున్నదిగాని పుస్తకంలో లేదు.

కనుక, విద్యార్థులారా! మీరు ఊరకే చదివి, చదివి కాలమును వ్యర్థం చేయకండి. కొందరు విద్యార్థులు రాత్రింబవలు నిద్రపోకుండా చదువుతుంటారు. దీనివల్ల ఆరోగ్యము పాడైపోతుంది. ఎప్పుడు చదవాలో అప్పుడు చదవాలి. ఏది అవసరమో దానిని చదవాలి. అనేకమంది పిల్లలు అవసరంలేని వాటినంతా చదివి కాలమును వ్యర్థం చేస్తున్నారు. ఎక్కడ ఏ పుస్తకం చిక్కితే ఆ పుస్తకాన్ని చదువుతుంటారు. బజార్లో క్రింద పడి వున్న న్యూస్ పేపర్లనుకూడా తీసుకుంటారు. సినిమా బొమ్మలు చూస్తుంటారు. సినిమా స్టోరీలు చదువుతుంటారు. మీ అందరికీ తెలుసు– న్యూస్ పేపరు తెరిచి చూస్తే అనితా అడ్వర్‌టైజ్‌మెంట్లు, సినిమా బొమ్మలు, ఇవి తప్ప మనము వాటినుండి నేర్చుకొనేది ఏమీ లేదు. ఈ తుచ్ఛమైన పేపర్లను చదివి మానవుడు తన గౌరవమర్యాదలను కోల్పోతున్నాడు. ఇది కాదు మనం చదువవలసిన చదువు.

నిజమైన విద్య అంతర్వాణినుండి ఆవిర్భవిస్తుంది. మొట్టమొదట మీ మస్తకములోనున్న మాలిన్యాన్ని తొలగించుకొని, మీ

అంతర్వాణి ప్రబోధను ఫాలో చేయండి. మీ అంతర్వాణిని మీరు అనుసరించినప్పుడే నిజమైన మానవులుగా జీవించగలుగుతారు. కేవలం కాళ్ళు, చేతులు, కన్నులు, ముక్కు, నోరు యివన్నీ వున్నంత మాత్రమున మీరు మనుష్యులు కారు. చిన్నచిన్న పురుగులకుకూడా కాళ్ళు, చేతులు, కన్నులు మొదలైన అన్ని అంగములూ వున్నాయి. అయితే, మీరుకూడా వాటి మాదిరిగానే జీవితాన్ని గడుపవచ్చునా? కాదు, కాదు. మీరు ఆదర్శం అందించాలి. 'ఇది మనిషియొక్క నిజమైన స్వరూపము. ఇది నిజమైన సంస్కృతి' అని నిరూపించాలి. మన సంస్కృతినే మనము ఆదర్శంగా తీసుకోవాలి.

కల్చర్‌తోబాటు మీ కాస్ట్‌కూడా మీరు దృష్టిలో పెట్టుకోవాలి. ఏది మీ కులం? ఉన్నది ఒకే కులం, అదే మానవ కులం. కల్చర్‌కు కాస్ట్‌కు వున్న వ్యత్యాసమేమిటి? 'ఇది ఎట్లా చేయాలి? ఏమి చేయాలి? ఇది మంచిదా? చెడ్డదా?' అనేది కల్చర్ నేర్పుతుంది. కాస్ట్ అనేది మాత్రం మీరు పుట్టినప్పటినుండి మీతో వచ్చేటటువంటిది. మీరు మానవులు. ఇదే మీ కాస్ట్. దాన్ని ఎవరూ మార్చటానికి వీలుకాదు. ఈ సత్యాన్ని మీ హృదయంలో పెట్టుకొని మీరు కల్చరును అనుసరించాలి. కాని, మీరు ఏది చేయకూడదో అది చేస్తున్నారు. కాస్ట్ & కల్చర్ ఈ రెనిడింటినీ అనుసరించినప్పటికీ మీలో విచక్షణాశక్తి లేకపోతే ప్రయోజనం లేదు. మీ తెలివితేటలు, బుద్ధికుశలత ముఖ్యం కాదు. విచక్షణ చాలా అవసరం. చీకటిలో వున్నప్పుడు మనం లైటు వేసుకోవాలి. అంతేగాని, వెలుతురు వుండగా లైటు వేసుకోటం వివేకవంతుల లక్షణం కాదు. కనుక, ఏది మనకు అవసరమో దానిని తీసుకొని సరియైన స్థితిలో జీవించాలి.

విద్యార్థులారా! మీరు ముఖ్యంగా నేర్చుకోవలసింది, 'బుక్కిష్ నాలెడ్జి' కాదు, పెంచుకోవలసింది భౌతికమైన ఎనర్జీ కాదు. ఈ రెండూ వస్తూపోతూ వుంటాయి. ఎప్పటికీ వుండే విచక్షణాశక్తిని మీరు అభివృద్ధిపరచుకోవాలి. మీరు ఏది చూచినా, 'ఇది మంచిదా, చెడ్డదా? ఇది ఉపయోగకరమా, కాదా?' అని మొట్టమొదట యోచన చేయాలి. ఏ పనైనా చేయటానికి ముందు 'ఈ పని నేను చేయవచ్చునా? చేయకూడదా?' అని యోచించాలి. ఈవిధముగా మానవత్వాన్ని పెంచుకుంటూ రావాలి.

మనలను కని పెంచి పెద్దచేసిన తల్లిదండ్రులను బాధపెట్టకూడదు. వేదము చెప్పింది, 'మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యదేవో భవ, అతిథిదేవో భవ'. అందరికంటే తల్లిదండ్రులో ముఖ్యము. కాని, ఈనాటి పిల్లలకు తల్లీ అక్కరలేదు, తండ్రీ అక్కరలేదు. మధ్యలో వచ్చినటువంటి భార్యనే వారికి ముఖ్యం. ఆమెనే వాళ్ళు అనుసరిస్తారు. నవమాసములు మోసి, కష్టనష్టములకు ఓర్చుకొని కని పెంచి పెద్దచేసినటువంటి తల్లదండ్రులను మరచిపోతున్నారు. నీ భార్యను నీవు ప్రేమించు. కాని, వినయ విధేయతలను మాత్రం నీ తల్లిదండ్రులకు చూపించు. తరువాతనే మిగతా వారందరూ. వేదము బోధిస్తునట్లుగా మొట్టమొదట మీ తల్లిని మీరు ప్రేమించండి. తల్లయొక్క ఆజ్ఞను శిరసావహించండి. తల్లని సంతోషపెట్టినప్పుడే మీ జీవితం సంతోషంగా సాగుతుంది. తల్ల కంటిధారలు కార్చెనా, మీరు జీవితమంతా బాధపడవలసి వస్తుంది. మీరు మీ తల్లని ఏవిదంగా సంతోషపెడతారో భవిష్యత్తులో మీ జీవితంకూడా అంత సంతోషకరంగా సాగుతుంది. కాని, ఈనాడు తల్లి ప్రేమను గుర్తించినటువంటివారు చాలా తక్కువగా వున్నారు. తల్లి ఏమైనా చెబుతే,'నాకన్నీ తెలుసు, నువ్వు చెప్పనక్కరలేదు. నేను ఇన్ని డిగ్రీలు తీసుకొన్నాను. నాకు ఇంతమాత్రం తెలియదా?' అంటారు. మీరు ఎన్ని డిగ్రీలైనా తీసుకోవచ్చును. ఏదో ఒక సబ్జెట్‌లో మాత్రం మీకు డిగ్రీ వచ్చివుంటుంది. కాని, జనరల్ జీవితానికి సంబంధించిన డిగ్రీ మీకు ఎక్కడ వచ్చింది? అది మీకు తల్లదండ్రులే నేర్పాలి. ఎంత గొప్ప డిగ్రీ పొందినప్పటికీ మొట్టమొదట మీరు మీ తల్లికి సేవ చేయాలి. తల్లికి తగిన ఆనందాన్ని అందించాలి. అప్పుడే మీ జీవితం ఆనందంగా వుంటుంది. మీరు నిత్యజీవితంలో నేర్చుకోవలసినది నేర్చుకోవాలి. చేయవలసినది చక్కగా చేయాలి. ఈ సందేశమే ఈనాడు నేను మీకు అందించే గొప్ప బహుమతి.

నిజంగా భజన వింటుంటే ఎంత శాంతిగా వుంటుంది! మనము పద్యాలు, పాటలు ఎన్ని పాడినా అవి అంత ఆనందాన్ని అందించవు. కాబట్టి, భజన ఒక్కటి ప్రధానంగా పెట్టుకోవాలి. భజనలో అందరూ చేరటం వల్ల సమష్టి తత్త్వం అలవడుతుంది. ముందు మనం నేర్చుకోవలసింది అదే! నువ్వు పాడాలి, నీతోటివారిని నీతో కలుపుకోవాలి. అప్పుడే నీకు శాంతి చిక్కుతుంది. 'హరి భజన బినా సుఖశాంతి నహీ'. కనుక, భజనే ముక్యము. బయట పాడటానికి నీకు సిగ్గయితే నీలో నీవు పాడుకో. కాని, ఈనాడు కొందరు ఇంతమాత్రంకూడా చేయటం లేదు. ఇది మంచిది కాదు. దేనినైనా మరువవచ్చునగాని దైవచింతనను మాత్రం మరువకూడదు. లౌకికమైనవన్నీ వస్తున్యాతీ, పోతున్నాయి. కానీ, భజన అనేది వచ్చిపోయేది కాదు. అది శాశ్వతమైనది. కనుక, మీరు దైవచింతన మాత్రం ఎప్పటికీ మరువకండి.

(2008 జనవరి 15వ తేదీ సంక్రాంతి ఉదయము బహుమతి ప్రదాన సమయములో భగవాన్ బాబావారి దివ్యోపన్యాసం)